ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి


రామదుర్గ కుటుంబానికి చెక్కు, ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే ద్వారంపూడి

- ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి
- జగనన్న సురక్షలో ధ్రువపత్రాల పంపిణీ

కాకినాడ: ఎన్నుకున్న ప్రజలకు అన్ని విధాలా చేదోడు వాదోడుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆకాంక్ష అని ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. స్థానిక 4వ డివిజన్ వెంకట్‌నగర్, 18వ డివిజన్ తూరంగిపేట సచివాలయాల్లో శుక్రవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఆయన హాజరై దరఖాస్తుదారులకు అవసరమైన ధ్రువపత్రాలను అందజేశారు. అర్హుల ఖాతాల్లో పథకాల సొమ్మును జమ చేస్తున్న సీఎం ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లను కూడా కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా అందించాలనే లక్ష్యంతోనే ఈ పథకాన్ని పెట్టారన్నారు. మరీ ముఖ్యంగా ఏమైనా కారణాల వల్ల ప్రభుత్వ పథకాలు అందకపోతే వారిని కూడా గుర్తించేందుకు సురక్ష పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అహర్నిశలు ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రికి ప్రజలు వెన్నుదన్నుగా నిలవాలని ఆయన కోరారు. నగరపాలక సంస్థ ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు, తహసీల్దార్ సీతాపతి, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, ఎమ్మెల్సీ అభ్యర్థి కర్రి పద్మశ్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి వెంకటలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్లు సుంకర విద్యాసాగర్, జగన్నాథన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్లు కంపర బాబి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా పథకాలు వివరిస్తూ..

అమ్మా.. ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయా? స్థలం మంజూరైందా? ఏమైనా సమస్యలు ఉన్నాయా? అంటూ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి ప్రజలను ఆరా తీస్తూ శుక్రవారం గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. స్థానిక 31వ డివిజన్ రాగంపేట ప్రాంతంలోని రెల్లిపేట టెన్నిస్ కోర్టు నుంచి ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాలుగేళ్ల పాలనలో అందించిన ప్రభుత్వ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలు అందుతున్నాయోలేదో ఆరా తీశారు. ఏదైనా సాంకేతిక కారణాల వల్ల పథకం అందకపోతే అందుకు గల కారణాలను అక్కడే ఉన్న అధికారులు, వలంటీర్లను అడిగి తెలుసుకుని సత్వరమే పరిష్కరించేందుకు ఆదేశాలు ఇచ్చారు. పనిచేసే ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలించడం ఆంధ్రప్రదేశ్ ప్రజల అదృష్టమన్నారు. నిరంతరం ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం పరితపించే ముఖ్యమంత్రిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఆయన వెంట కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పసుపులేటి వెంకటలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ సుంకర విద్యాసాగర్, స్థానిక నాయకులు లావేటి అమర్, నీలాపు కిశోర్, గర్రే బాబ్జీ తదితరులు ఉన్నారు.

నర్స్ కుటుంబానికి చేయూత

కాకినాడ క్రైం: జీజీహెచ్‌లో పనిచేసి ప్రసవానంతరం రక్తపోటుకు గురై మెదడులో రక్తం గడ్డ కట్టడంతో మృతి చెందిన స్టాఫ్‌నర్సు గుత్తుల రామదుర్గ కుటుంబానికి సహోద్యోగులు రూ.5 లక్షల మొత్తాన్ని అందజేశారు. ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ద్వారా ఆమె కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆ మొత్తాన్ని అందజేశారు. విధుల్లో నిబద్ధతతో వ్యవహరించే రామదుర్గ మృతి తనను కలచివేసిందని ఎమ్మెల్యే అన్నారు. వారి కుటుంబానికి తన వంతు సాయంగా రూ.25 వేల సాయాన్ని ద్వారంపూడి అందజేశారు. ఏపీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్ రామదుర్గ భర్తకు ఉద్యోగం ఇప్పించాలని ఎంఎల్ఏను కోరడంతో సానుకూలంగా స్పందించారు. మృతురాలి భర్తతో కలసి శనివారం తనను కార్యాలయంలో కలవాలని శ్రీనివాస్‌కు సూచించారు.

క్లుప్తంగా

అర్చక కుటుంబాల కల నెరవేర్చారు

బోట్‌క్లబ్: అర్చక కుటుంబాల దశాబ్దాల కల నెరవేరడానికి సీఎం జగన్ చేసిన కృషి మరువలేనిదని అర్చక పురోహిత విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్లపల్లి అయ్యప్ప అన్నారు. కాకినాడలో శుక్రవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. అర్చకులకు వంశ పారంపర్య హక్కులు, జీతాల పెంపు, వయోపరిమితి పెంపుపై ప్రభుత్వ కేబినెట్‌లో తీర్మానం చేయడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అర్చకుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన విశాఖ శారద పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతికి రుణ పడి ఉంటామన్నారు. అర్చక వృత్తికి బ్రాహ్మణులు దూరమవుతున్న సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షించ దగినదన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం


కార్యదర్శులతో సమీక్షిస్తున్న ఎంపీడీఓ అప్పారావు

కరప: వర్షాకాలంలో దోమలు వ్యాప్తిచెంది డెంగీ, మలేరియా, ఫైలేరియా వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని ఎంపీడీఓ కె.అప్పారావు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన గ్రామ కార్యదర్శులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్షించారు. వర్షపు నీరు నిలబడకుండా కచ్చా డ్రెయిన్లు తవ్వించాలని, డ్రెయిన్లలో పూడికలు తీయించి, దోమలనివారణ మందులు పిచికారీ చేయించాలన్నారు. జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించే గ్రామాల్లో వలంటీర్లు పూర్తిస్థాయిలో పాల్గొనేలా చూడాలన్నారు. జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈఓ పీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్‌లో ఆదిత్య విద్యార్థిని ప్రతిభ


సాధించిన కాంస్య పతకంతో షణ్ముఖ

నాగమల్లితోట జంక్షన్: పల్నాడు జిల్లా నరసారావుపేటలో జరిగిన 8వ సబ్‌జూనియర్ అంతర్ జిల్లాల అక్వాటిక్ స్విమ్మింగ్ పోటీలలో గంగరాజునగర్ ఆదిత్య విద్యార్థిని ఎ.షణ్ముఖ సాయిశ్రీ ప్రతిభ కనపరిచి తృతీయస్థానం పొందిందని పాఠశాల ప్రిన్సిపాల్ మొయిన్ శుక్రవారం తెలిపారు. అండర్-15 జూనియర్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో కాంస్యం సాధించి, డిసెంబరులో జరిగే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. షణ్ముఖను పాఠశాల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, వైస్ చైర్మన్ దీపక్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఉప్పలంకలో ధ్రువపత్రాల పంపిణీ


లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న సర్పంచ్ నయోమి

కరప: మండలంలోని ఉప్పలంకలో సర్పంచ్ బొమ్మిడి నయోమీ జగనన్న సురక్ష శిబిరాన్ని ఆమె ప్రారంభించి 187 మందికి వివిధ ధ్రువపత్రాలను దరఖాస్తుదారులకు అందజేశారు. వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మిడి సతీష్, ఎంపీటీసీ సభ్యుడు కాలాడి కామేశ్వరరావు, తహసీల్దార్ పి.శ్రీనివాసరావు, ఈఓ పీఆర్డీ ఎస్‌వీ శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్‌కే నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కరప ఇన్‌చార్జి కార్యదర్శిగా నాగేంద్ర



కరప: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇన్‌చార్జి కార్యదర్శిగా ఎస్‌కే నాగేంద్రకుమార్ బాధ్యతలు స్వీకరించారు. కరప కార్యదర్శిగా పనిచేస్తున్న వి.సునీల్‌కుమార్ అనారోగ్య కారణాలతో సెలవు పెట్టారు. గురజనాపల్లి, ఉప్పలంక గ్రామకార్యదర్శిగా పనిచేస్తున్న నాగేంద్రకుమార్‌కు కరప కార్యదర్శిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఎంపీడీఓ కె.అప్పారావు ఉత్తర్వులు జారీచేశారు.

సెక్యూరిటీ సిబ్బందిపై దాడి

కాకినాడ క్రైం: జీజీహెచ్‌లో సెక్యూరిటీ సిబ్బందిపై శుక్రవారం రాత్రి రోగి బంధువులు దాడి చేశారు. శుక్రవారం చోటు చేసుకున్న ఈ ఘటనపై సిబ్బంది అధికారులతో పాటు ఎంఎల్ఏ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఆసుపత్రిలోకి నిబంధనలు అనుసరించి నిర్దేశిత ప్రాంతాల్లో పార్కింగ్ లేదని చెప్పిన సెక్యూరిటీ గార్డును ఓ చోదకుడు దుర్భాషలాడి దాడి చేశారు. ఈ ఘటనపై వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విశాఖ వెళ్లి.. పింఛను ఇచ్చి..



యండమూరు గ్రామానికి చెందిన మానుపూడి చిట్టిబాబు గతేడాది సెప్టెంబరులో మానసిక రుగ్మతతో విశాఖపట్నంలోని ప్రభుత్వ మానసిక వైద్యశాలలో చికిత్స పొందేందుకు వెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న వలంటీర్ పలివెల మునలయ్య సొంత ఖర్చుతో మరో వలంటీర్ కట్టా బాలరాజును వెంటబెట్టుకుని విశాఖ వెళ్లి చిట్టిబాబుకు పింఛన్ అందజేశాడు. మునలయ్య సేవలు గుర్తించిన ప్రభుత్వం అతనికి సేవా వజ్ర పురస్కారం అందజేసి సత్కరించింది.

కొడుకులా ఆదరిస్తున్నాడు



నా భర్త చిట్టిబాబు విశాఖ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంటే వలంటీర్ మునలయ్య అక్కడకు వెళ్లి పింఛన్ అందజేశాడు. ఎప్పటికప్పుడు ఇంటికివచ్చి పలకరిస్తూ, ఏయే పథకాలు వస్తాయో తెలియజేసి, అవసరమైన పనులు చేసిపెడుతున్నాడు. ఇంటి స్థలం ఇప్పించాడు, చేయూత, ఆసరా పథకాలు వచ్చేలా చేశారు. ప్రతినెలా ఫస్ట్ తారీఖున పింఛన్ ఇస్తున్నారు. ఇన్ని పనులు చేస్తున్న వలంటీర్ సేవలు మరువలేము. – మానుపూడి లక్ష్మి, యండమూరు

దివ్యమైన మనసున్న వలంటీర్


ఇంటి పట్టా అందజేస్తున్న వలంటీర్ చిక్కాల రామలక్ష్మి

కాకినాడ జగన్నాథపురం 23వ వార్డుకు చెందిన వలంటీర్ చిక్కాల రామలక్ష్మి సేవకు ప్రతిరూపంగా నిలుస్తున్నారు. దివ్యాంగురాలైన ఆమె తనకు కేటాయించిన 50 కుటుంబాలకు ప్రభుత్వ పరంగా వచ్చే అన్ని రకాల సేవలు అందించడంతో ముందంజలో ఆమె ఉంటారు. వృద్ధులకు, ఒంటరిగా ఉండే కుటుంబాల వారికి అర్హమైన పథకాలను అందజేసేలా ఎంతో కృషి చేస్తుంటారు. తన పరిధిలో ఉన్న వినికిడి లోపం ఉన్న రేపూరి నాగమణి తన భర్తతో కలిసి ఉంటున్నారు. రూ.3వేల పింఛన్‌తో పాటు సొంత ఇల్లు లేకపోవడంతో ఇంటి పట్టాకు దరఖాస్తు చేయించి పట్టా అందజేశారు. దివ్యాంగురాలైనన రామలక్ష్మి తనకు కేటాయించిన 50 కుటుంబాలకు చేస్తున్న సేవలపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పింఛన్, ఇంటి పట్టా అందజేశారు

ఏన్నో ఏళ్లుగా సొంత ఇల్లు లేదు. దరఖాస్తు ప్రారంభం నుంచి అన్ని పనులు పూర్తిచేసి స్థలం పట్టా ఇంటికే తీసుకువచ్చి ఇచ్చారు. అలాగే నాకు ప్రతి నెలా వచ్చే రూ.3 వేల పింఛన్ 1వ తేదీన ఉదయాన్నే ఇంటికి తీసుకువచ్చి ఇస్తారు. ఇటువంటి సేవలు కేవలం వలంటీర్ ద్వారానే సాధ్యం. వారు ఓపికగా సేవలు అందివడం చాలా సంతోషంగా ఉంది.

– రేపూరి నాగమణి, 29వ వార్డు

అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు


ఇంద్రపాలెంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు


లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కురసాల కన్నబాబు

- ఎమ్మెల్యే కురసాల కన్నబాబు
- ఇంద్రపాలెంలో గడప గడపకూ

కాకినాడ రూరల్: అర్హులందరికీ ప్రభుత్వం ద్వారా నవరత్న పథకాలు అందజేస్తున్నామని ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. మండలంలోని ఇంద్రపాలెంలో శుక్రవారం సాయంత్రం సచివాలయం -4 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. ఇంద్రపాలెం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని, గ్రామంలో పెద్ద ఎత్తున రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు పాఠశాలలు అభివృద్ధి చేశామన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో పేదలకు సంక్షేమ పథకాలు అందాలంటే జన్మభూమి కమిటీలు చుట్టూ తిరగాల్సి వచ్చేదని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోనే సొమ్ములు జమ కావడంతో అవకతవకలకు ఆస్కారం లేదన్నారు. ఏఎంసీ చైర్మన్ గీసాల శ్రీను, సీనియర్ నాయకుడు గోపిశెట్టి బాబ్జీ, గ్రామ నాయకులు, అధికారులు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

రమణయ్యపేట క్యాంపు కార్యాలయంలో పది మంది లబ్ధిదారులకు సుమారు రూ.23.2 లక్షల చెక్కులను అందజేశారు. వైద్య అవసరాలు, ప్రమాదంలోని మృతి చెందిన వారి కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఈ చెక్కులు అందజేసి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, కరప జెడ్పీటీసీ యాళ్ల సుబ్బారావు, కరప ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మి, పెంకే సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ సీతారామారావు

పెద్దాపురం: ఎస్సీ, ఎస్టీల సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని ఆర్డీఓ జె.సీతారామారావు అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయ స్పందన హాలులో శుక్రవారం డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సమావేశం ట్రైనీ కలెక్టర్ ప్రఖర్ జైన్, డీఎస్పీ లతాకుమారితో కలసి నిర్వహించారు. డివిజన్ పరిధిలో ఎఫ్ఐఆర్ స్థితిలో 120, చార్జ్‌షీట్ స్థితిలో 66, పోస్టుమార్టమ్ స్థితిలో రెండు కేసులు ఉన్నాయని, వాటికి రూ.1.47 కోట్లు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేసిందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో మరింత చొరవ చూపాలని అధికారులకు సూచించారు. డీఎస్పీ లతాకుమారి మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదు నుంచి బాధితులకు న్యాయం జరిగే వరకు సిబ్బందిదే బాధ్యతన్నారు. తహసీల్దార్ జితేంద్ర, ఎంపీడీఓ అశోక్‌కుమార్, డివిజన్‌లోని నాలుగు నియోజకవర్గాల నుంచి ఎన్నికైన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ జిల్లా కమిటీ మోకా పవన్‌కుమార్, డోకుబుర్ర భద్రం, త్రినాథ్‌దేవ్, పిల్లి జ్యోతి, డివిజన్ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

శాకంబరిగా రాజరాజేశ్వరి అమ్మవారు


వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయల అలంకరణలో భానులింగేశ్వరస్వామి ఆలయం


శాకంబరి అలంకరణలో రాజరాజేశ్వరి అమ్మవారు

బోట్‌క్లబ్: ఆషాఢమాసం సందర్భంగా శుక్రవారం స్థానిక భానుగుడి సమీపంలోని భానులింగేశ్వరస్వామి ఆలయంలో రాజరాజేశ్వరి అమ్మవారిని సుమారు మూడు టన్నుల కూరగాయలతో అలంకరించారు. భక్తులు, ఆలయ కమిటీ చైర్మన్ వాకాడ వీరవెంకటసత్యనారాయణ (సత్తిబాబు) సౌజన్యంతో అమ్మవారిని కూరగాయలతో అలంకరించినట్టు ఈఓ ఎం.మురళీవీరభద్రరావు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ నల్లబిల్లి సుజాత, వైఎస్సార్ సీపీ నాయకులు ఎన్‌వీ సాయిబాబా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వృద్ధుల ఓటర్ల జాబితా పరిశీలన


వృద్ధులతో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి సత్యనారాయణ

కాకినాడ రూరల్: మండలం వాకలపూడిలో రెడ్ క్రాస్ వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వివిధ ప్రాంతాల సీనియర్ ఓటర్లను శుక్రవారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి, ఆర్డీవో సత్యనారాయణ కలిశారు. సుమారు 50 మంది ఓటర్లుగా నమోదై వివిధ ప్రాంతాలకు చెందిన వారు అక్కడ ఉన్నట్టు గుర్తించారు. వారికి అవసరమైన ధ్రువపత్రాలు అందజేసి ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు చేయాలని అధికారులను ఆదేశించారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి శివకుమార్, తహసీల్దార్ వి. మురారి, ఆర్ఐ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోటల్‌పై విజిలెన్స్ దాడి

- ఏడు గృహావసర సిలిండర్ల స్వాధీనం
- యజమానిపై 6ఏ కేసు నమోదు

పెద్దాపురం: పట్టణంలో పలు హోటల్లో విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ అధికారులు శుక్రవారం దాడులు చేశారు. ఇన్‌చార్జి విజిలెన్స్ అండ్ మోనటరింగ్ అధికారి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక కబడివీధిలోని వినాయక హోటల్‌లో తనిఖీ చేసి ఏడు గృహావసరాల సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. హోటల్ యజయాని మణిరంత్నపై 6ఎ కేసు నమోదు చేశారు. ఆయన వెంట ఇన్‌స్పెక్టర్ సత్యకిశోర్, ఎంఎస్ఓ విజయకుమారి, వ్యవసాయ అధికారి భార్గవ మహేష్, హెచ్‌సీ జీవానందం, కానిస్టేబుల్ ఈశ్వర్, సిబ్బంది ఉన్నారు.

కాలుష్య రహిత నీటిని అందిద్దాం

- ఇందుకోసం పటిష్ట కార్యాచరణ
- కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్


మాట్లాడుతున్న కమిషనర్ మహేష్‌కుమార్ రావిరాల

కాకినాడ: ప్రజలకు కాలుష్యరహిత తాగునీటిని అందించేలా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ సూచించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో కార్పొరేషన్, కాలుష్య నియంత్రణ మండలి, నీటిపారుదలశాఖ, పరిశ్రమలు, గ్రామీణ నీటిసరఫరా అధికారులతో ఈ అంశంపై శుక్రవారం ఆయన సమీక్షించారు. గోదావరి కాలువ నుంచి వచ్చే ముడినీరు కలుషితమయ్యే అవకాశం ఉన్న 18 ప్రాంతాలను గుర్తించినట్టు అధికారులు కమిషనర్‌కు వివరించారు. స్థానికంగ ఉండే పరిశ్రమల నుంచి వచ్చే వ్యర్థాలను నేరుగా కాలువలోకి వదులుతున్న విషయాన్ని గుర్తించినట్టు అధికారులు వివరించారు. దీనికి కమిషనర్ బదులిస్తూ అటువంటి పరిశ్రమలకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఆ మేరకు జిల్లా పంచాయతీ అధికారికి కూడా లేఖ రాయాలని సూచించారు. ఆయా శాఖలు సాధించిన ప్రగతిపై ఈ నెల 21న మరోసారి వివరించాలని కమిషనర్ సూచించారు.

నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా

- ముఖ్య కూడళ్లలో సీసీ కెమేరాలు
- గంజాయి అక్రమ రవాణాపై నిశితంగా దృష్టిపెట్టాలి
- వాహనాల చోరీని నియంత్రించాలి
- జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్


సామర్లకోట రైల్వే స్టేషన్‌ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్

సామర్లకోట: జిల్లాలో నేరాల అదుపునకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్టు ఎస్పీ సతీష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. పట్టణ పరిధిలో నేరాలు జరిగే అవకాశాలు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణ, గాంధీచౌక్, స్టేషన్ సెంటర్, రైల్వే స్టేషన్లను ఆయన పరిశీలించారు. పాత పోలీసు స్టేషన్ స్థలాన్ని పరిశీలించి దాని రక్షణకు అవసర మైన చర్యలు తీసుకోవాలని సీఐ కె.దుర్గాప్రసాద్‌కు సూచించారు. సామర్లకోట పోలీసు స్టేషన్‌కు వచ్చిన ఎస్పీకి డీఎస్పీ లతాకుమారి స్వాగతం పలికారు. ఇటీవల కాలంలో 14 నుంచి 18 ఏళ్ల మధ్య యువకులు మోటారు సైకిళ్లు దొంగిలిస్తూ తక్కువ ధరలకు విక్రయిస్తున్నారని, ఇటువంటి ఘటనలపై ప్రజలు తగిన సమాచారం ఇవ్వాలన్నారు. ఇంద్రపాలెం, తిమ్మాపురం పోలీసుస్టేషన్లకు సంబంధించి 8 గ్రామాలను సామర్లకోట పోలీసుస్టేషన్‌లో విలీనం చేసిన సందర్భంగా 12 మంది సిబ్బందిని అదనంగా నియమించినట్టు తెలిపారు. అయితే సామర్లకోట రూరల్ పోలీసు స్టేషన్ ప్రతిపాదన ఏదీ లేదని తేల్చి చెప్పారు. గంజాయి రవాణా రాష్ట్రం మీదుగా ఒడిశాకు జరుగుతోందన్న సమాచారం మేరకు ప్రత్యేక నిఘా పెట్టినట్టు తెలిపారు. అల్లూరిసీతారామరాజు జిల్లాలో గంజాయి సాగు పూర్తి తగ్గిపోయిందన్నారు. గంజాయి రవాణా కేసులల్లో కేజీ నుంచి 10 కేజీల లోపు మాత్రమే దొరుకుతున్నాయని, భారీ ఎత్తున రవాణాలను నివారించామని చెప్పారు. స్థానికుల సూచనల మేరకు పట్టణ పరిధిలో వన్‌వే అమలు జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు స్థానిక సిబ్బందితో చర్చించామన్నారు. నైట్ పెట్రోలింగ్ జరిగేలా ప్రత్యేక వాహనం ఏర్పాటు చేస్తామని, స్థానిక పోలీసుస్టేషన్‌లో నిరూపయోగంగా ఉన్న రిసెప్షన్ సెంటర్ భవనాన్ని, పోలీసు స్టేషన్‌లో ఉన్న వాహనాలను ఆయన పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఎస్సైలు గోపాలకృష్ణ, టి.సునీత, అడపా గరగారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానవహక్కుల సంఘు నాయకులు దొంగతనాలు, వన్‌వే అమలు చే యాలని వినతి పత్రం అందజేశారు.

మెళకువలు పాటిస్తే సాగు లాభసాటి

- ఏడీఏ బాబూరావు


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ బాబూరావు

కరప: సాగులో మెళకువలు, వరిసాగుతో పాటు సమీకృత వ్యవసాయాన్ని అలవర్చుకుంటే తగిన ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చని సబ్‌డివిజన్ ఏడీఏ కె.బాబూరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశమందిరంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా సంఘం సమావేశం జరిగింది. ఈ ఏడాది వర్షాలు పడక సార్వా సీజన్ ఆలస్యమైందని, ఇంతవరకు నారుమళ్లు వేయని మెరక ప్రాంత రైతులు వెదజల్లు పద్ధతిని అనుసరించాలన్నారు. వ్యవసాయ శాఖ సూచనల మేరకు ఆధునిక పద్ధతులు అనుసరిస్తే, పెట్టుబడులు ఆదా కావడమే కాకుండా, అధికదిగుబడులు సాధించ వచ్చన్నారు. వరితో పాటు చేపల పెంపకం, కాయకూరలు, పశుపోషణ, చిరుధాన్యాలు పండించడం వల్ల ఎకరానికి రూ.20 వేల ఆదాయం చేకూరుతుందన్నారు. మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎం.రవికిరణ్‌బాబు మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులకు దొమ్మవ్యాధి వస్తుందని, దాని నివారణకు ఉచితంగా టీకాలు వేయిస్తున్నామని, రైతులు వినియోగించుకోవాలన్నారు. మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు కోట వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంఏఓ ఏఈ రాజేష్, హార్టికల్చర్ అధికారి ఎస్.సుజాత వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

17న వికాసలో జాబ్‌మేళా

కాకినాడ సిటీ: వికాస కార్యాలయంలో ఈనెల 17వ తేదీ సోమవారం జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు వికాస ప్రాజెక్టు డైరెక్టర్ కె.లచ్చారావు శుక్రవారం సాయంత్రం తెలిపారు. ఈ జాబ్ మేళాలో గాంధీ సర్జికల్స్‌లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ అకౌంటెంట్, ఎలక్ట్రీషియన్స్, క్యాషియర్ అండ్ హెల్పర్, బజాజ్ కాపిటల్‌లో టెలి కాలర్, ఫైనాన్సియల్ అడ్వైయిజర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్, శ్రీసత్య మారుతీ హాస్పిటల్స్ ఫిమేల్ కో ఆపరేటివ్స్, ఫిమేల్ రిసెప్షనిస్ట్, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, శాంపిల్ కలెక్షన్, నిట్ బ్యాంక్‌లో రిలేషన్‌షిప్ మేనేజర్, డెక్కన్ కెమికల్స్ కంపెనీలో ట్రైనీ, డిక్సాన్, ఇసుజు మోటార్స్ కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా డీడీయూజీకెవై స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు. పై ఉద్యోగాలకు ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటీఐ, డిప్లొమో, డిగ్రీ, బిటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. వీరికి నెలకు రూ.12 వేలు నుంచి రూ.25 వేల వరకు జీతం, ఇన్సెంటివ్స్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు సోమవారం కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయం వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్ల జెరాక్సులతో హాజరుకావచ్చని లచ్చారావు వివరించారు.

ఆటోను ఢీకొన్న స్కూల్ బస్సు

సామర్లకోట: మండల పరిధిలోని పనసపాడు గ్రామంలోని శ్మశాన వాటిక సమీపంలో శుక్రవారం సాయంత్రం ఆటోను కాకినాడ మోహన్ స్కూల్ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నుజ్జునుజ్జయ్యింది. ఆటో డ్రైవర్ తీవ్రం గా గాయపడ్డాడు. స్థానికులు అతనిని కాకినాడ గోదారి గుంటలోని ప్రైవేటు ఆస్పత్రికి చికిత్స నిమితం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.